ఓటు వేసేందుకు కార్మికులకు వెసులుబాటు

అనుమతివ్వాల్సిందిగా యాజమాన్యాలకు కార్మిక శాఖ ఆదేశాలు

ప్రజాశక్తి - ఏలూరు

ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలు ఈ నెల 27న జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో దుకాణాలు, ఫ్యాక్టరీలు, ఇతర సంస్థల నందు పనిచేస్తున్న గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు కార్మిక శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

27వ తేదీ పోలింగ్ రోజున ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల లోపు వారంతా ఓటు వేసేందుకు అనుమతి ఇవ్వాలని యాజమాన్యాలకు కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఉప కార్మిక కమిషనర్ పి.శ్రీనివాస్ తెలిపారు. దుకాణాల, ఫ్యాక్టరీల యాజమానులు తమ దగ్గర పనిచేసే గ్రాడ్యుయేట్ ఓటర్లకు వెసులుబాటుకల్పించాల్సి ఉంది.

ప్రలోభాలకు సన్నద్ధం..!

- పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటర్లకు నోటు ఎర యత్నాలు
- దూరప్రాంతాల నుంచి వస్తే ఓటుకు రూ.ఐదు వేలు అట
- స్థానిక ఓటర్లకు ఓటుకు రూ. మూడు వేలంటూ ప్రచారం
- గిఫ్ట్‌ల రూపంలో బహుమతుల అందజేత అంటూ సర్వత్రా చర్చ
- పిడిఎఫ్ అభ్యర్థిపై గెలుపు కోసం నానా తంటాలు
- ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలకు ప్రలోభాల పర్వం బాధ్యతలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పెద్దల సభకు వెళ్లే ఎన్నికలను అధికార పార్టీ కలుషితం చేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఆ పార్టీ నేతలు సన్నద్ధమైనట్లు పెద్దఎత్తున ప్రచారం సాగుతోంది. ఓటుకు.. నోటు ఎరవేసి ఓటర్లను ప్రలోభపెట్టే ప్రక్రియకు తెరలేపినట్లు తెలుస్తోంది. పిడిఎఫ్ అభ్యర్థి డివి.రాఘవులుపై గెలిచేందుకు అధికార పార్టీ అన్ని ఎత్తులూ వేస్తున్నట్లు సమాచారం. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అధికార పార్టీ డబ్బుల పంపకాలు చేపడుతున్నట్లు ఓటర్లలో విస్తృత చర్చ నడుస్తోంది. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచార పర్వం ముగిసింది. 27వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ప్రచారం పర్వం ముగిసి, పోలింగ్ దగ్గర పడడంతో అధికార పార్టీ ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధమైనట్లు ప్రచారం సాగుతోంది. ఉభయగోదావరి జిల్లాలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి 3.14 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. చాలామంది ఓటర్లు హైదరాబాద్, బెంగుళూరు వంటి దూరప్రాంతాల్లో ఉన్న పరిస్థితి ఉంది. వీరంతా ఈ నెల 27వ తేదీన ఓటేసేందుకు సొంత ప్రాంతాలకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. అధికార పార్టీ ఓటర్ల ఫోన్ నంబర్లను సేకరించి కొన్నిరోజులుగా అదేపనిగా ఫోన్లు చేస్తూ ఓటు వేయాలని కోరుతున్న పరిస్థితి కొనసాగుతోంది. దూరప్రాంతాల నుంచి వచ్చే ఓటర్లకు ఛార్జీల కింద సొమ్ములు ఇస్తామని, ఓటుకు.. నోటు సైతం అందిస్తామని ప్రలోభపెడుతున్నట్లు ఓటర్లలో తీవ్ర చర్చ నడుస్తోంది. దూరప్రాంతాల నుంచి వచ్చే వారికి ఛార్జీల కింద రూ.రెండు వేలు, ఓటుకు నోటు కింద మరో రూ.మూడు వేలు రూ.ఐదు వేలు ఎర చూపుతున్నట్లు అందరినోటా ప్రచారం సాగుతోంది. స్థానికంగా ఉన్న ఓటర్లకు ఓటుకు నోటు కింద రూ.మూడు వేల వరకూ ఇవ్వాలని ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా మహిళా ఓటర్లకు వెండి కుంకుమ బరిణలు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు సైతం తెలుస్తోంది. మేధావుల సభగా శాసనమండలికి ప్రత్యేక స్థానం ఉంది. అలాంటి ఎన్నికల్లోనూ ఈవిధంగా ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలు జరగడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

ఓటమి భయమా..

ఉభయగోదావరి జిల్లాల్లో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటమి భయం పట్టుకుందున్న చర్చ నడుస్తోంది. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటమి చెందితే పాలన తీరుపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి స్పష్టమయ్యే అవకాశం ఉంది. దీంతో ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కృతనిచ్చయంతో అధికార పార్టీ ఉందని తెలుస్తోంది. తమకు గట్టిపోటీగా ఉన్న పిడిఎఫ్ అభ్యర్థిని ఓడించాలని అన్ని ప్రయత్నాలూ చేస్తోంది. అందులో భాగంగానే ఓటర్లను ఓటుకు నోటు కింద తమవైపు తిప్పుకోవాలని చూస్తోందన్న ప్రచారం సాగుతోంది. ఓటర్లను ప్రలోభపెట్టి నగదు పంపకాలకు సంబంధించిన బాధ్యతలను కూటమి ప్రజాప్రతినిధులకు, స్థానిక నేతలకు అప్పగించినట్లు చెప్పుకుంటున్నారు. దీంతో మంగళవారం స్థానిక నేతలు తమ పరిధిలోని ఓటర్లకు ఫోన్లు చేసి, మిమ్మల్ని కలుస్తామంటూ చెప్పడంతో డబ్బులు పంపకాలపై ప్రచారం సాగుతోంది. ఓటుకు నోటుపై జనంలో తీవ్ర చర్చ సాగుతోంది. బుధవారం నగదు పంపకాల ప్రక్రియ విస్తృతంగా సాగే అవకాశం ఉందని అంతా అంచనా వేస్తున్నారు. అధికార పార్టీ నగదు పంపకాలు సాగిస్తుందా..లేక ప్రజాస్వామ్యాన్ని గౌరవించి నిజాయతీగా ముందుకు సాగుతుందా కొద్ది గంటల్లో తేలిపోనుంది.

రిసెప్షన్ సెంటర్ విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

ఎన్నికల్లో జోనల్ అధికారుల పాత్ర కీలకం - కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి రిసెప్షన్ సెంటర్ విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో రిసెప్షన్ సెంటర్‌లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత రిసెప్షన్ సెంటర్లో పోలింగ్ సామగ్రి స్వీకరణ ప్రక్రియను శ్రద్ధగా నిర్వర్తించాలన్నారు. రిసెప్షన్ సెంటర్‌కు చేరే బ్యాలెట్ బాక్సులతోపాటు బ్యాలెట్ పేపర్ అక్కౌంట్, పిఒ డైరీ, పేపర్ సీల్ అక్కౌంట్ ఇతర డిక్లరేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. స్టాట్యూటరీకి సంబంధించి ఏడు రకాల పత్రాలతోకూడిన ప్యాకెట్, నాన్ స్టాట్యూటరీకి సంబంధించి ఆరు పత్రాలతో కూడిన సీల్ కవర్లను జాగ్రత్తగా తీసుకొని పరిశీలించాలన్నారు. అలాగే పిఒ హ్యాండ్ బుక్, ఇతర ఎన్నికల సామగ్రికి సంబంధించి ఆరు రకాల వస్తువులను స్వీకరించాల్సి ఉంటుందన్నారు. ప్రతి డాక్యుమెంట్‌నూ పరిశీలించుకోవాలని, పరిశీలన అనంతరం వెంటనే బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు చేరవేయాలని తెలిపారు. అలాగే మైక్రోఅబ్జర్వర్ నివేదికను, వెబ్ కాస్టింగ్‌కు సంబంధించిన రిపోర్టు కూడా సేకరించాలన్నారు. అనంతరం జోనల్ అధికారులు సెక్టార్ అధికారులతో కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఎన్నికల్లో జోనల్ అధికారులపాత్ర కీలకమన్నారు. వారి పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రతి 2 గంటలకూ ఒకసారి పోలింగ్ నమోదు వివరాలు తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బందిపై పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. సెక్టార్ అధికారులు వారికి నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. రిసెప్షన్ సెంటర్‌లో పోలింగ్ సామగ్రి స్వీకరణపై మాస్టర్ ట్రెయినర్లు శ్రీనివాస్, ఫణితో పాటు డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్, జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు, డిసిఒ శ్రీనివాస్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎన్ఎస్.కృపావరం, డ్వామా పీడీ సుబ్బారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్, దేవకిదేవి పాల్గొన్నారు.

దిడ్ల వీర రాఘవులు గెలుపు.. అత్యంత అవసరం

ప్రజాశక్తితో ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి - శాసన మండలిలో పిడిఎఫ్ ప్రాతినిధ్యం పెంచేందుకు మద్దతివ్వండి

ప్రజాశక్తి - భీమవరం

కేంద్రంలో పెద్దల సభగా ఉన్న రాజ్యసభ, రాష్ట్రంలో శాసనమండలిని రాజ్యాంగం ఏర్పాటు చేసింది. అయితే ఇక్కడ డబ్బున్నవాళ్లు, పెత్తందారులు, కార్పొరేట్ శక్తులు రాజ్యమేలుతున్నాయి. సామాజిక అవసరాలకు అవసరమైన చట్టాలు కాకుండా డబ్బున్న వాళ్లకు అనుకూలంగా చట్టాలు రూపొందించుకుంటాయనే ఉద్దేశంతో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ శాసనమండలిలో కూడా మేధావి వర్గం ఉండాలని ఐదు ఉపాధ్యాయ ఎంఎల్‌సి, మరో ఐదు గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిలను ఎన్నుకునేందుకు అవకాశం కల్పించారు. అయితే ఈ పది స్థానాల్లో ఏడు స్థానాలు రాజకీయ కార్పొరేట్లు కైవసం చేసుకున్నారు. పిడిఎఫ్ ఉంటే ప్రజా సమస్యలు, సామాజిక సమస్యలతోపాటు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే గొంతుకగా నిలుస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్, ఉత్తరాంధ్ర టీచర్ ఎంఎల్‌సి ఎన్నికలతోపాటు ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇది ఎన్నికల్లో పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న వారికి రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నాను. 2007 నుంచి ఇప్పటివరకూ పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజాస్వామ్య విలువలు కలిగి నీతినిజాయతీగా పనిచేస్తారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా శాసనమండలిలో గొంతెత్తడంతో పాటు ప్రజా ఉద్యమాలకు ప్రత్యక్షంగా బాసటగా నిలుస్తారు. ఈ నేపథ్యంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతో ఉంది. రాజకీయాలకు అతీతంగా సమాజం మొత్తం గురించి ముఖ్యంగా విద్య, ఉపాధి రంగం గురించి స్వతంత్రంగా ఆలోచించగలిగి ప్రభుత్వానికి సూచనలు చేయగలిగే వ్యక్తిని గ్రాడ్యుయేట్లు అందరూ కలిసి ఎన్నుకోవాల్సి ఉంది. స్వతంత్ర మేధావులు అవసరం. అందువల్ల మేధావి వర్గానికి చెందిన గ్రాడ్యుయేట్లు మేధావి, ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన అనుభవజ్ఞుడు, నిజాయతీపరుడు, నిర్భయుడు అయిన దిడ్ల వీర రాఘవులుకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

ఉద్యమాలే రాఘవులుకు ఊపిరి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరం మండలం టేకి గ్రామానికి చెందిన దిడ్ల వీర రాఘవులు (డివి.రాఘవులు) ఉద్యమాలే ఊపిరిగా జీవించారు. 40 ఏళ్ల పాటు ఉపాధ్యాయునిగా పనిచేశారు. 10 ఏళ్లపాటు యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా, 12 ఏళ్లు జిల్లా కార్యదర్శిగా, ఐదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. మరో రెండేళ్లు రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా, రెండేళ్ల పాటు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 2018 నుంచి ప్రస్తుతం వరకూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెఎసి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 40 ఏళ్ల ఉద్యోగ జీవితంలో 35 ఏళ్లు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘంలో వివిధ బాధ్యతల్లో పనిచేశారు. యుటిఎఫ్ చేపట్టిన ప్రతి పోరాటంలో భాగస్వామిగా ఉన్నారు. ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించి అందరిలో ఒకడిగా మెలుగుతూ ముందుకు సాగుతున్నారు.

కూటమి ప్రభుత్వ వ్యతిరేక పవనాలే పిడిఎఫ్ గెలుపునకు పునాది

కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో అటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగుల్లో కూడా కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉంది. దీంతో పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులుకు ఓటర్లు మద్దతు లభిస్తోంది. ధన బలంతో గెలిచిన వాళ్లు వారి ఆస్తులు, సంస్థల పెంపుకోసమే పనిచేశారు తప్ప హక్కులు, సమస్యల కోసం పనిచేసిన వారు ఒక్క పిడిఎఫ్ తప్ప ఎవరూ లేరు. 2007 నుంచి సుమారు 18 ఏళ్ల పాటు పిడిఎఫ్ తరపున పోటీ చేసి గెలిచి ప్రజా సమస్యలపై పోరాడారు. అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్స్, వాలంటీర్లు, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు, రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల సమస్యలపై ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలి

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి - జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో మహాశివరాత్రి ఉత్సవాలు, పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలను సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ నుంచి జిల్లాలోని తహశీల్దార్లు, పోలీసు అధికారులతో జిల్లా ఎస్‌పి కెపిఎస్.కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి మహాశివరాత్రి ఏర్పాట్లు, పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. పోలవరం మండలం పట్టిసంలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. స్నాన ఘట్టాలు, క్యూలైన్ల వద్ద రెవెన్యూ, పోలీసు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. స్నాన ఘట్టాల వద్ద గజ ఈతగాళ్లను పకడ్బంధీగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సేవలకు సంబంధించి మెడికల్ ఆఫీసర్లు ఉత్సవాలు పూర్తయ్యేవరకు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పాముకాటుకు సంబంధించిన మెడికల్ కిట్‌ను సిద్ధంగా ఉంచాలన్నారు. ఉత్సవాల నిర్వహణపై ప్రజలు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అన్నిచోట్లా యాత్రికులకు వినిపించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు కేటాయించిన అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి ఓటింగ్ పూర్తయ్యే వరకూ వారి విధుల్లో జాగ్రత్తలు పాటించి ఎన్నికల ఓటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ బూత్‌ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. జిల్లా ఎస్‌పి కెపిఎస్.కిషోర్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా పట్టిసం, బలివేలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంబంధిత సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకూ తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విఐపిలను ప్రత్యేక క్యూలైన్ల ద్వారా పంపించాలన్నారు. సామాన్య యాత్రికుల దర్శనం ఆగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను అధికారులు పర్యవేక్షిస్తూ కింది ఉద్యోగులకు తగు సూచనలు జారీచేయాలని చెప్పారు.

'పోస్టల్' ఓట్లు వదిలేస్తారా!

- ఎంఎల్‌సి ఎన్నికల విధుల్లో 2,714 మంది సిబ్బంది
- మరో వెయ్యి మంది వరకు విధుల్లో పోలీసులు
- పోస్టల్ దరఖాస్తులు కేవలం 430 మాత్రమే
- ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ ఇస్తేనే సిబ్బందికి ఓటు వేసే అవకాశం
- ఎన్నికల అధికారి దృష్టి సారిస్తేనే సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎన్నికల నిర్వహణలో ప్రతి ఓటూ చాలా కీలకమైందని, ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలంటూ ఎన్నికల కమిషన్ పెద్దఎత్తున ప్రచారం చేస్తోంది. ఓటు హక్కు గొప్పతనం గురించి అందరికీ తెలిసేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించి నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరగనున్నాయి. రెండు ఉమ్మడి జిల్లాల్లో అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఈ ఎన్నికల్లో మొత్తం ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ఇతర సిబ్బంది మొత్తం 2,714 మంది పాల్గొనున్నారు. వీరు కాకుండా అత్యవసర పరిస్థితుల కోసం మరికొంతమంది సిబ్బందికి విధులు కేటాయించారు. పోలీసుల విభాగంలో డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు దాదాపు రెండు జిల్లాల్లోనూ వెయ్యి మంది వరకూ విధులు నిర్వహిస్తున్నారు. వీరందరికీ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. 23వ తేదీ ఆదివారం వరకూ పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు స్వీకరించారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్నవారి సంఖ్య కేవలం 430 మంది మాత్రమే ఉన్నారు. మిగిలిన వారి పరిస్థితి ఏంటనేది అగమ్యగోచరంగా మారింది. ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారుల్లో 60, 70 శాతం మంది వరకూ గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ ప్రకారం చూస్తే దాదాపు ఇంకో 1200 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. పోస్టల్ బ్యాలెట్‌లో ఇబ్బందుల కారణంగా వీరంతా దరఖాస్తులు చేసుకోలేదా, ఇంకేమైనా కారణాలు ఉన్నాయో తెలియడంలేదు. ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలంటే ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేసి వారు పనిచేసే పోలింగ్ కేంద్రంలోనే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకపోతే చాలా ఓట్లు నిరుపయోగంగా మారిపోయే అవకాశం ఉంది. ఆ విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలు సైతం కోరుతున్నాయి. ఎన్నికల సిబ్బంది పూర్తిస్థాయిలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో చూడాల్సి ఉంది.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు 456 పోలింగ్ కేంద్రాలు
- జిల్లాలో 66 కేంద్రాలు ఏర్పాటు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 42,282 మంది

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఈ నెల 27వ తేదీన జరగనున్న తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పోలింగ్‌కు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటుహక్కు వినియోగించుకునేందుకు 456 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో మొత్తం 3,14,984 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఏలూరు జిల్లాకు సంబంధించి 66 పోలింగ్ కేంద్రాల్లో 42,282 మంది ఓటర్ల ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఓటర్ల స్లిప్పులు అందించారు. అయితే వీటికి తోడుగా ఏదో ఒక గుర్తింపు కార్డుతో ఓటుహక్కును వినియోగించుకోవాలి. ఈ ఎన్నికలకు సంబంధించి 54 మంది నామినేషన్లు సమర్పించగా వీటిలో 11 నామినేషన్లు తిరస్కరించగా మరో ఎనిమిది మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో 35 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఎన్నికల నిర్వహణకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 545 మంది ప్రెసైడింగ్ అధికారులు, 545 మంది అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులు, 1080 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని, 544 మంది మైక్రోఅబ్జర్వర్లతో కలిసి 2,714 మంది ఎన్నికల సిబ్బందిని నియమించారు. ఏలూరు జిల్లాలో పోలీస్ ఫోర్సెస్‌కు సంబంధించి ఎనిమిది మంది డిఎస్‌పిలు, 15 మంది సిఐలు, 37 మంది ఎస్ఐలు, 69 మంది ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, 221 మంది పోలీస్ కానిస్టేబుల్స్, ఇతర భద్రతా సిబ్బందితో కలిసి 477 మందిని పోలింగ్ ప్రక్రియకు వినియోగించుకోనున్నారు. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 70 మంది జోనల్ అధికారులను, 99 మంది రూట్ ఆఫీసర్లను నియమించారు. ఏలూరు జిల్లాకు సంబంధించి పది మంది జోనల్ అధికారులు, 14 మంది రూట్ అధికారులను నియమించారు. ఏలూరు జిల్లాకు సంబంధించి కలెక్టరేట్‌కు సమీపంలోని గిరిజన భవన్, జంగారెడ్డిగూడెంలో ఆర్‌డిఒ కార్యాలయంలో ఈ నెల 26వ తేదీన ఎన్నికల సామగ్రి పంపిణీ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఎంఎల్‌సి ఓటింగ్‌కు సంబంధించి 1,199 బ్యాలెట్ బాక్సులు కేటాయించగా ఏలూరు జిల్లాలో 217 బ్యాలెట్ బాక్సులు కేటాయించారు.

కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఏలూరు జిల్లాలో ఎనిమిది మండలాల్లో 21 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నియోజకవర్గ పరిధిలో 16,099 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 150 మందిని ఎన్నికల సిబ్బందిని నియమించారు. పోలింగ్‌కు 80 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. నూజివీడులో ఈనెల 26వ తేదీన నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ద్వారా ఎన్నికల సామగ్రిని అందిస్తారు. ఈ నెల 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు డ్రై డేగా మద్యం దుకాణాలను మూసివుంచాలని ఉత్తర్వులు జారీ చేశారు.

ఆటోస్టాండ్ తొలగింపు దారుణం

మున్సిపల్ కార్యాలయం గేటు ఎదుట ఆటో డ్రైవర్ల ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అద్దెలు వస్తాయంటూ ఏలూరు నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ఉన్న ఆటో స్టాండ్‌ను మున్సిపల్ అధికారులు తొలగించడాన్ని ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి జె.గోపీ తీవ్రంగా ఖండించారు. ఆటో స్టాండ్ తొలగింపునకు నిరసనగా మున్సిపల్ కార్యాలయం గేటు ఎదుట ఆటో డ్రైవర్లు మంగళవారం బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి గోపీ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఆటో స్టాండ్ నుంచి ఏలూరు నగరం, పరిసర గ్రామాలకు ఆటో డ్రైవర్లు ప్రయాణికులను చేరవేస్తుంటారని, గత 30 ఏళ్లుగా ఉన్న ఆటో స్టాండ్‌ను నగరపాలక సంస్థ అధికారులు అక్రమంగా తొలగించారని విమర్శించారు. వాణిజ్య అవసరాలకు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కును నర్సరీలకు, ఇతర వ్యాపార సంస్థలకు ఇవ్వడం కోసం ఆటో స్టాండ్‌ను తొలగించడం దారుణమన్నారు. ఆటోలకు పార్కింగ్ స్టాండ్ కేటాయించాలని, లేకుంటే ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏలూరు నగరంలో పరిశ్రమలు మూతపడ్డాయని, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులంతా ఆటో డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు ఒరిగిందేమీ లేదని, మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు ఆటో స్టాండ్ తొలగింపు ఆటో డ్రైవర్ల జీవనోపాధిని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్టాండ్‌ను కేటాయించాలని, లేకపోతే నగరంలోని ఆటో డ్రైవర్లందరినీ సమీకరించి ఆటోస్టాండ్ సాధన కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు సిఐటియు ఏలూరు నగర కార్యదర్శి వైఎస్.కనకారావు మద్దతు తెలిపారు. ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్ భానుప్రకాష్‌కు యూనియన్ నాయకులు సిహెచ్.అమర్‌కుమార్, అడ్డాల నాని, బి.చంద్రశేఖర్, రాజారావు, పి.సుందరరావు, ఎస్.వైష్ణవ్, కోలా రాజా త్రినాథ్, ఇతర కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందించారు.

మున్సిపల్ కార్యాలయం గేటు ఎదుట ధర్నా చేస్తున్న డ్రైవర్లు

పిడిఎఫ్ అభ్యర్థి వీరరాఘవులును గెలిపించాలి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులును గెలిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు కోరారు. ఈ మేరకు మండలంలోని పొంగుటూరు, కన్నయిగూడెం, రాజవరం, యర్రంపేటలో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు ఎంత ముఖ్యమో పట్టభద్రుల ఓటర్లకు వివరించారు. దిడ్ల వీర రాఘవులు గతంలో పిడిఎఫ్ తరుపున చేసిన పోరాటాలు, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజల తరుపున, ఉద్యోగ, కార్మిక వర్గాల తరుపున చేసిన ఉద్యమాలు, తదితర అంశాలపై అవగహన కల్పించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం.నాగమణి మాట్లాడుతూ మేధావుల మధ్య జరగాల్సిన పోటీని కాస్తా కూటమి ప్రభుత్వం రాజకీయం చేసిందన్నారు. నిరుద్యోగులకు ఇవ్వాల్సిన నిరుద్యోగ భృతి లేదని, జాబ్ క్యాలెండర్ లేదని, డిఎస్‌సి లేదని మరి ఎందుకు కూటమి అభ్యర్థికి ఓటు వేయాలన్నారు. పట్టభద్రులు ఆలోచించి దిడ్ల వీర రాఘవులును గెలిపించాలని కోరారు.

పోలీస్ గార్డులు అప్రమత్తంగా ఉండాలి

ఇవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ఇవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెట్రిసెల్వి సూచించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్‌ను కలెక్టర్ కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఇవిఎం యంత్రాలు, వివిప్యాట్‌లు భద్రపరిచిన గోడౌన్‌ను తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇవిఎం గోడౌన్‌కు వేసిన భద్రతా సీళ్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. అనంతరం సెక్యూరిటీ లాగ్ బుక్‌ను పరిశీలించి అందులో సంతకం చేశారు. ఇవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.

భీమడోలులో 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - భీమడోలు

పట్టభద్రుల శాసనమండలి స్థానానికి ఈ నెల 27వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా భీమడోలు మండలంలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ పద్మావతి దేవి, తహశీల్దార్ రమాదేవి తెలిపారు. మంగళవారం వీరు ఇతర అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో మండలం నుంచి 1611 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉందని తెలిపారు. వీరిలో 976 మంది పురుషులు, 634 మంది మహిళలు, ఇతరులు ఒకరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భీమడోలు ఎఎస్ఐ చలపతిరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి తనూజ, గ్రామ రెవెన్యూ అధికారులు వినయ్, గోవిందరాజులు, గ్రామ సచివాలయ కార్యదర్శి తేజ పాల్గొన్నారు.

ఓటు ప్రాముఖ్యంపై అవగాహన

ప్రజాశక్తి - ఏలూరు

అర్హులందరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని డిఇఒ ఎం.వెంకటలక్ష్మమ్మ సూచించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక సెయింట్ థెరిస్సా ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఓటు ప్రాముఖ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డిఇఒ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు పొందడానికి అర్హులన్నారు. ఓటు హక్కు పొందడంతో పాటు దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్.జితేంద్ర బాబు, కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ మెర్సీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నుంచి డబ్బుల వసూలు తగదు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిల్లాలో ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి హాల్ టికెట్ కోసమంటూ వందల రూపాయలు తీసుకుంటున్నారని, ఇవ్వకపోతే హాల్ టికెట్ ఇవ్వబోమంటూ బెదిరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. సెయింట్ థెరిస్సా జూనియర్ కళాశాలలో విద్యార్థుల వద్ద నుంచి వంద రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకపోతే హాల్ టికెట్ ఇవ్వబోమని, ప్రభుత్వం ఇచ్చిన లింక్‌లో హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకున్నా ప్రిన్సిపల్ సంతకం లేనిదే పనిచేయదని విద్యార్థులను, తల్లిదండ్రులను బెదిరిస్తున్నారన్నారు. తక్షణమే ఆర్ఐఒ స్పందించి కళాశాలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు భానుప్రసాద్, వంశీ పాల్గొన్నారు.

8న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం వచ్చే నెల ఎనిమిదో తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025వ సంవత్సరానికి మొదటి జాతీయ లోక్ అదాలత్ మార్చి ఎనిమిదో తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పది మండల లీగల్ సర్వీసెస్ కమిటీల వద్ద, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వద్ద నిర్వహిస్తున్నామని తెలిపారు.

ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

మూడు నుంచి ఆరేళ్ల పిల్లల్లో సమగ్రాభివృద్ధిని పెంపొందించడానికి ఎఫ్ఎల్ఎన్ జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎంఇఒలు కె.సర్వేశ్వరరావు, కె.ఆనంద్‌కుమార్ అన్నారు. ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు రోజులుగా మండలంలో ఉన్న అంగన్వాడీ టీచర్లకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా ఉపాధ్యాయులు అంకం వెంకటేశ్వరరావు, ఎన్.డేవిడ్‌రాజు, సతీష్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.రాగమయి వ్యవహరించగా, కోర్స్ కో-ఆర్డినేటర్‌గా స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి.పుష్పలత వ్యవహరించారు.

పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

బుట్టాయగూడెం :మండలంలోని అచ్చయ్యపాలెం, నూతి రామన్నపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు.

'పది' విద్యార్థులకు వీడ్కోలు సభ

చింతలపూడి :పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని చింతలపూడి ఎంఇఒ-2 కిరణ్‌బాబు అన్నారు. మండలంలోని ఎర్రగుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబూరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌డబ్ల్యు బాలుర ఆఫీసర్‌గా సీతాపతి

నూజివీడు టౌన్ :ఆర్‌జియుకెటి నూజివీడు క్యాంపస్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ బాయ్స్ ఆఫీసర్‌గా తెలుగు విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ జె.సీతాపతి నియమితులయ్యారు. బ్రహ్మస్వాములు ఉద్యోగా కాలం ముగియడంతో సీతాపతిని ఆర్‌జియుకెటి నూజివీడు డైరెక్టర్, రిజిస్ట్రార్ ఎస్.అమరేంద్ర కుమార్ నియమించారు. ఆంగ్ల డిపార్ట్‌మెంట్‌లో ఇంగ్లీష్ మెంటర్‌గా పని చేస్తున్న డాక్టర్ దుర్గాభవానికి డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ గర్ల్స్ ఆఫీసర్‌గా కొనసాగింపు ఆర్డర్ ఇచ్చారు.

నేరాలు - ఘోరాలు

యువతి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - మండవల్లి

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటన మండలంలోని ఇంగిలంపాకలంకలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఇంగిలంపాకలంక గ్రామానికి చెందిన మోరు శ్రీరామ్ అదే గ్రామానికి చెందిన యువతి గత రెండేళ్ల నుంచి ప్రేమించుకుంటున్నారు. అయితే ఆ యువతి తండ్రి మృతి చెందడంతో బతుకుతెరువు నిమిత్తం తల్లి ఇతర దేశాలు వెళ్లగా యువతి ఒంటరిగా ఉంటుంది. మోరు శ్రీరామ్ ఆ యువతితో సహజీవనం చేస్తున్నా డు. ఇది గమనించిన మోరు శ్రీరామ్ తల్లిదండ్రులు అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ లాక్కుని శ్రీరామ్‌ను ఇంట్లో నిర్బంధించారు. ఇది తెలుసుకున్న యువతి శ్రీరామ్‌కు ఫోన్ చేయగా మరొకసారి మా అబ్బాయికి ఫోన్ చేస్తే చంపేస్తామంటూ ఆ యువతని శ్రీరామ్ తల్లిదండ్రులు బెదిరించారు. దీంతో మనస్తాపానికి గురైన యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన స్థానికులు ఆమెను హుటాహుటిన కైకలూరు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు యువతి ఇచ్చిన రిపోర్ట్‌పై కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ రామచంద్రరావు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

15 లీటర్ల నాటుసారా స్వాధీనం

నూజివీడు టౌన్ :మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఎక్సైజ్ అధికారులు మంగళవారం దాడి చేశారు. ఈ దాడిలో గ్రామానికి చెందిన రెడ్డి కౌసల్య వద్ద 15 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, ఆమెకు సారా సరఫరా చేస్తున్న అజ్మీర అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిహెచ్.అజయ్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ వైవిఎన్ఎస్.ఫణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మామిడి తోటల పరిశీలన

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

మామిడిలో మేలైన సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించవచ్చని నూజివీడు మామిడి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ జి.శాలినిరాజు అన్నారు. మండల పరిధిలోని బొద్దనపల్లి, కొత్త ఈదర గ్రామాల్లో గల మామిడి తోటలను మండల ఉద్యానశాఖాధికారి కె.జ్యోతి ప్రియాంక, మామిడి రైతులతో కలిసి ఆమె మంగళవారం పరిశీలించారు. మామిడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త ఈదర సర్పంచి బెక్కం రాజగోపాల్, మామిడి రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలి

మండవల్లి :ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు జి.వెంకటమణి తెలిపారు. మండలంలోని పెరిగేగూడెం రైతు సేవ కేంద్రంలో జరుగుతున్న రైతు విశిష్ట నమోదు సంఖ్యను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు ప్రత్యేక విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలని తెలిపారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి - భీమడోలు

పొలసానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆంజనేయ నగరం ఆవాస ప్రాంతం వద్ద ఉన్న పోలవరం కాలువలో వందలాదిగా చనిపోయిన కోళ్ళు, వాటి అవశేషాలు నీళ్లలో తేలుతూ కనపడడం, ఆ ప్రాంతంలో దుర్గంధాలు వెదజల్లడం, చనిపోయిన కోళ్లను కుక్కలు గట్టుపై తెచ్చి తినటం వంటి సంఘటనలు స్థానికంగా సంచలనం సృష్టించాయి. దీనిపై తక్షణమే స్పందించిన గ్రామ సర్పంచి షేక్ రహిమా బేగం హుసేన్, గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పర్యావరణ పరిరక్షణ, గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణకు నష్ట నివారణ చర్యలను తక్షణమే చేపట్టడం పలువురి మన్ననలను పొందాయి. ఇదే విషయమై ఉన్నతాధికారులకు తెలియజేయడంతో జిల్లాస్థాయి అధికారులు నేరుగా రంగంలోకి దిగి నివారణ చర్యలను చేపట్టారు. దీంతో సోమవారం తెల్లవారుజాము నుంచి మంగళవారం ఉదయం వరకు జరిగిన వివిధ సంఘటనలకు తెరపడింది. ఈ సంఘటన జరిగిన ప్రాంతంలో కోళ్ల ఫారాలు లేకపోయినప్పటికీ, సంఘటన జరిగిన స్థలం గ్రామపంచాయతీ పరిధిలోని అతి తక్కువ విస్తీర్ణంలో ఉన్నప్పటికీ, సామాజిక బాధ్యత తీసుకొని, గ్రామపంచాయతీ సర్పంచి నష్ట నివారణ చర్యలు తీసుకోవటం పట్ల వారిని పలువురు అభినందిస్తున్నారు. మెట్ట ప్రాంతం నుంచి కోళ్లు అమ్మకాల కోసం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వస్తుంటాయి. ఇటీవల కాలంలో బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాప్తి చెందిన వదంతులు వస్తున్న నేపథ్యంలో మెట్ట ప్రాంతంలోని బాయిలర్ కోళ్లకు డిమాండ్ పెరిగింది. ఇదే క్రమంలో ఆదివారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలకు పెద్ద ఎత్తున కోళ్ళ వచ్చుంటాయని, వాటిలో బతికి ఉన్న కోళ్ళను అమ్మి వేసిన తర్వాత, వివిధ కారణాలతో చనిపోయిన కోళ్లను తిరిగి వెనక్కి తీసుకొని తిరిగి వెళ్లే క్రమంలో కోళ్ల వ్యాపారులు వాటిని మార్గమధ్యంలో గల ఆంజనేయ నగరం వంతెన వద్ద పోలవరం కాలువలో ఆదివారం రాత్రి, లేదా తెల్లవారుజామున పారవేసి ఉంటారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. దీని కారణంగా ఈ సంఘటన చోటు చేసుకుందని వారు భావిస్తున్నారు. దీనిపై స్పందించిన గ్రామ సర్పంచి సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం వరకు పోలవరం కాలువలో చనిపోయిన కోళ్లను గట్టుకు చేర్చే పనిని ప్రారంభించారు.

కొందరి స్వార్థం అందరికీ శాపం కారాదు
పొలసానిపల్లి గ్రామ సర్పంచి

కోళ్ల వ్యాపారులు తమ వ్యాపార అవసరాల కోసం న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా వ్యాపారాలు చేసుకుంటే తప్పు కాదన్నారు. కానీ ఈ సందర్భంగా వివిధ కారణాలతో చనిపోయిన కోళ్లను శాస్త్రీయ పద్ధతుల్లో ఖననం చేయకుండా ఆంజనేయ నగరం వద్ద పోలవరం కాలవలో పడవేయటం సరికాదన్నారు. సంబంధిత అధికారులు ఈ విధంగా ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్న వ్యాపారులు ఇతర బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రకటన

యావన్మందికి తెలియచేయునది ఏమనగా నా క్లయింటు పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం గ్రామ కాపురస్తులు **శ్రీమతి నేతల ఉషాభారతి W/o.** నేతల రమేష్‌బాబు తాలుకూ ఒరిజినల్ లింకు డాక్యుమెంటు అనగా రిజిష్టర్డు (సేల్ డీడ్) క్రయదస్తావేజు **తేది. 29.09.1997 DOC No. 3868/1997.** నక్కా బెన్జీ బాబు గారికి, బీరా ప్రసాదరావు గారి భార్య **సమాధానం** మరియు తదితరులు వ్రాయించి ఇచ్చిన క్రయదస్తావేజును సదరు **శ్రీమతి నేతల ఉషా భారతి గారు** భీమవరం మెంటేవారితోటలోని తన ఇంటి వద్ద నుండి తన యొక్క బ్యాగులో పెట్టుకుని జిరాక్స్‌షాపునకు తీసుకుని వెళ్తుండగా సదరు బ్యాగు కనిపించకుండా పోయినదని తెలియచేసినారు.

కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల వెంటనే ఈక్రింది ఉదహరించిన చిరునామాకు తెలియపరచి తగు పారితోషికము పొందవలసిందిగా యావన్మందికి తెలియ చేయడమైనది.

సం// **కంచిరాజు వెంకటరావు**
భీమవరం అడ్వకేట్, భీమవరం
తేది.25.02.2025 సెల్ : 9849663272

రాష్ట్రస్థాయిలో శనివారపుపేట విద్యార్థుల ప్రతిభ

సర్టిఫికెట్లతో విద్యార్థులు

ఏలూరు : ఆగిరిపల్లి హ్యాపీ వ్యాలి స్కూల్ వారు విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు రాష్ట్ర నలుమూలల నుంచి 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో శనివారపుపేట జెడ్‌పిహెచ్ స్కూల్ విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు సిహెచ్.యతికీరత్న, జి.హర్ష, ఎస్.రుద్ర, కె.తేజశ్రీ, ఎస్.ఆకాష్, పి.శరత్, నవీన్‌కుమార్, ఏడో తరగతి విద్యార్థులు ఆర్.యమున, జి.షణ్ముఖప్రియ, కె.గాయత్రి, సిహెచ్.వైష్ణవి, ఆర్.సాయికీర్తన, తొమ్మిదో తరగతి విద్యార్థి ఎ.నాగరాజు మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. వారికి డాక్టర్ కెకెఆర్ హ్యాపీ వ్యాలి స్కూల్ ఫౌండర్ కె.కోటేశ్వరరావు ద్వారా అందించారు. ఈ సందర్భంగా శనివారపుపేట జెడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జి.ప్రకాష్‌రావు, ఎస్ఎంసి ఛైర్మన్, స్కూల్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, పాఠశాల సిబ్బంది విజేతలను, విజేతలకు తర్ఫీదు ఇచ్చిన చిత్రలేఖన ఉపాధ్యాయులు ఎండి.ఇర్షాద్‌అహ్మద్‌ను అభినందించారు.

విద్యార్థులతో పనులు చేయించొద్దు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్

ప్రజాశక్తి - ఏలూరు

వట్లూరులో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో పని చేయిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ అన్నారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన మంగళవారం మాట్లాడారు. పాఠశాల యాజమాన్యం వంటశాల వద్దకు వంట చేయడానికి విద్యార్థులను ఉపయోగించుకుంటున్నారన్నారు. మరుగుదొడ్లను కూడా విద్యార్థులతోనే శుభ్రం చేయిస్తున్నారన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఊరికి చాలా చివరగా ఉందని, ఎవరూ కూడా పట్టించుకోరని పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో పని చేయించుకోవడం తగదన్నారు. అధికారులు విచారణ వచ్చి అడిగినపుడు తమకు సక్రమంగానే ఉందని విద్యార్థులతో అబద్ధాలు చెప్పిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పొగాకు కార్మికులకు వేతనాల పెంపు అగ్రిమెంట్

ఏలూరు అర్బన్ :నగరంలో పొగాకు పనిచేసే కార్మికులకు 2025 మార్చి ఒకటి నుంచి 2027 ఫిబ్రవరి 28 వరకు రెండేళ్ల పాటు వేతనాల పెంపు అగ్రిమెంట్ మంగళవారం జరిగిందని, ప్రస్తుతం ఇస్తున్న మజురులపై 16 శాతం పెంచుతూ వేతన ఒప్పందం జరిగిందని పొగాకు పనివారల సంఘం గౌరవ సలహాదారులు బండి వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక టూబాకో మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు, ఏలూరు పట్టణ పొగాకు పనివారల సంఘం నాయకులు, కమిటీ సభ్యుల సంయుక్త సమావేశంలో వేతన ఒప్పందం జరిగింది. ఈ మేరకు వివరాలను బండి వెంకటేశ్వరరావు మీడియాకు వెల్లడించారు. పొగాకు కొట్టుల్లో పనిచేస్తున్న కార్మికుడు ఎవరైనా చనిపోతే ప్రస్తుతం ఇస్తున్న రూ.15 వేల బదులు రూ.18 వేలు ఇచ్చేందుకు పొగాకు వ్యాపారులు అంగీకరించారని, ప్రతి ఏడాది సంక్రాంతికి కార్మికులకు చెల్లిస్తున్న గ్రాడ్యూటీ రూ.1500 బదులు రూ.1800 చెల్లించేందుకు పొగాకు వ్యాపారులు అంగీకరించినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ వేతన ఒప్పందం 2027 ఫిబ్రవరి 28 వరకు అమలులో ఉంటుందని తెలిపారు.

మొక్కజొన్న ఫ్యాక్టరీలో ట్రాక్టర్ ట్రాలీ డ్రైవర్ మృతి

ముసునూరు:లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో విజయలక్ష్మి మొక్కజొన్న ఫ్యాక్టరీలో చోటు చేసుకున్న ప్రమాదంలో ట్రాక్టర్ ట్రాలీ డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ముసునూరు గ్రామానికి చెందిన బడిపాటి అగస్టీన్ (45) ట్రాక్టర్ ట్రాలీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి 40 టన్నుల మొక్కజొన్న లోడుతో ఫ్యాక్టరీకి వెళ్లాడు. అక్కడ సీరియల్‌లో పెట్టి ట్రాలీ కింద నిద్రిస్తున్నాడు. ఇంతలో ఒక లారీ రివర్స్‌లో వచ్చి ట్రాలీని ఢీకొట్టింది. దీంతో ట్రాలీ కింద నిద్రిస్తున్న అగస్టీన్‌పై ట్రాలీ ఎక్కడంతో తీవ్ర గాయాలపాలైన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ విషయాన్ని మృతుని భార్యకు, బంధువులకు తెలిపారు. వారు వచ్చే లోపే మృతదేహాన్ని అంబులెన్స్‌లో చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. భార్య ఆశావర్కర్‌గా పనిచేస్తుంది. కుమార్తె విజయవాడలో బిఎస్‌సి నర్సింగ్ కోర్స్ చదువుతుంది. లారీ డ్రైవర్‌ను ధర్మాజీగూడెం పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పొగాకు సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

పొగాకు సాగులో ఆధునిక పద్ధతులు అవలంభించడం ద్వారా అధిక దిగుబడి వస్తుందని సిటిఆర్ఐ డైరెక్టర్ మాగంటి శేషుమాధవ్ అన్నారు. జీలుగుమిల్లిలోని సిటిఆర్ఐ ఆధ్వర్యంలో నాటిన పొగాకు తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర ప్రాంత తేలిక నేలల్లో పండించే పొగాకు సాగులో ఆధునిక పద్ధతులను అవలంభించడం ద్వారా నాణ్యతతో పాటు, అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం రైతులకు ఆధునిక రసాయన ఎరువుల వాడకం, పురుగుమందుల వాడకం, సక్కర్ స్టాప్ పిలక మందు వాడకం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ బయో కెమిస్ట్రీ సంస్థ ఎండి మోహన్‌రాజు, ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ వైవి.సుబ్బయ్య, ప్రసాద్, కె.సరళ, కె.రాజశేఖర్‌రావు, రమేష్, ప్రభు, ఐటిసి, పొగాకు బోర్డ్ అధికారులు, ట్రేడ్ ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బలివే కళ్యాణోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - ముసునూరు

మహాశివరాత్రిని పురస్కరించుకుని బలివే కళ్యాణోత్సవాలకు యాత్రికుల సౌకర్యార్థం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి పామర్తి సీతారామయ్య తెలిపారు. యాత్రికుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అధికారులు, నేతల సమన్వయంతో స్వచ్ఛంద సంస్థల సేవా సహకారాలతో ఉత్సవ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ (నోడల్ అధికారి) కె.రాజకుమార్, ఎంపిడిఒ జి.రాణి తెలిపారు. యాత్రికులు ఎక్కువసంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా జల్లు స్నానాలు, తమ్మిలేరు స్నానాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహిళా యాత్రికులకు ప్రత్యేక వస్త్ర మార్పిడి గదులు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు, ఆలయం వద్ద దైవ దర్శనం కోసం ఉచిత దర్శనం, రూ.25 దర్శనం, రూ.వంద దర్శనం, రూ.200 దర్శనం క్యూ లైన్లు ఏర్పాట్లు చేశారు. ఉత్సవ ప్రాంగణంలో ప్రసాదం కౌంటర్లు, మంచినీటి సదుపాయం మహిళా సిబ్బందితో ఏర్పాటు చేయటంతో పాటు రద్దీని నివారించే విధంగా నూజివీడు డివిజన్ డిఎస్‌పి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఇద్దరు సిఐలు, నలుగురు ఎస్ఐలు, 200 మంది పోలీస్ సిబ్బంది, వందమంది ప్రయివేట్ సెక్యూరిటీ, 80 మంది ఎన్‌సిసి సిబ్బంది మొత్తం 520 మందితో పాటు, సీసీ పుటేజీల ఏర్పాటు దొంగతనాలు గాని అల్లర్లు గాని జరగకుండా పూర్తి ఏర్పాట్లు చేయడంతో పాటు, వైద్య సిబ్బంది 24 గంటలు మూడు షిఫ్టుల్లో అందుబాటులో ఉంటారని ఎస్ఐ ఎం.చిరంజీవి తెలిపారు.

50 వేల వాటర్ ప్యాకెట్లు అందజేత

పోలవరం : గూటాల కెనరా బ్యాంక్ రీజినల్ ఆఫీస్ భీమవరం వారి ఆర్థిక సహాయంతో గూటాల కెనరా బ్యాంక్ ఎజిఎం తోట రవిచంద్ర ఆధ్వర్యంలో ఆ బ్యాంకు తరపున మహాశివరాత్రి సందర్భంగా పట్టిసీమలో శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి 50 వేల వాటర్ ప్యాకెట్లను అందించినట్లు బ్యాంక్ మేనేజర్ కిరణ్‌కుమార్ తెలిపారు. సామాజిక బాధ్యత కింద యాత్రికులకు వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు మేనేజర్ తెలిపారు.

గ్రామపంచాయతి కార్యాలయం, ముదినేపల్లి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 12/2025 తేది.25-02-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, ముదినేపల్లి గ్రామపంచాయితీకి ది. 01-04-2025 తేది నుండి ది. 31-03-2026 వరకు అనగా 1సం॥ కాలమునకు ఈ దిగువ తెలిపిన పనులకు కాంట్రాక్ట్ లేబరును సప్లయి చేయుటకు ది. 06-03-2025 తేది సాయంత్రం 3.00 గం॥లకు ముదినేపల్లి గ్రామపంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ టెండర్లు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడి తిరిగి అదేరోజు సాయంత్రం గం॥ 3.30 ని॥లకు హాజరు కాబడిన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	కాలము	డిపాజిట్ మొత్తం
1	పి.హెచ్.సి నిర్వహణ స్వీపింగ్, మురుగుకాల్వలు క్లీనింగ్ మరియు గ్రామములో చెత్త తరలించుట.13 మంది	01-04-2025 నుండి 31-03-2026 వరకు 1 సం॥ కాలము	రూ॥ 5000/-
2	ఆర్.డబ్ల్యు.ఎస్ స్కీమ్స్ నిర్వహణ - 2 ఇద్దరు		
3	ఎలక్ట్రీషియన్ - 1 వీధి దీపములు రిపేరు చేయుట		
4	పారిశుద్ధ్య ట్రాక్టరు, వ్యాను డ్రైవర్లు - 2 ఇద్దరు మొత్తం : 18 మంది		

సం/- **శ్రీమతి నిమ్మగడ్డ కైకమ్మ**
సర్పంచ్, ముదినేపల్లి గ్రామపంచాయితి

సం/- **శ్రీ జి. రమేష్**
పంచాయితి కార్యదర్శి, ముదినేపల్లి గ్రామపంచాయితి

In The Court Of The Principal Civil Judge (Junior Division) Cum Judicial 1st Class Magistrate: Narasapuram
I.A.No.419/2018 in O.S.No.18/2017

Between:
గమిడి బాబ్జి S/o నరసింహమూర్తి
సరిపల్లి నర్సాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
... Petitioner/Plaintiff
Vs
కేదాసు రమ కాసు మని వగైరా
... Repondents/defendents/proposed parties

Proposed parties:
R7) మేక మని, భర్త: రత్నంరాజు, సరిపల్లి గ్రామం, నర్సాపురం మండలం, ప॥గో॥జిల్లా.
R10) చింత రత్నంరాజు, తండ్రి: జాన్సన్, సరిపల్లి గ్రామం, నర్సాపురం మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు గల దావాలో Petitioner/Plaintiff మిమ్మల్ని దావాలో పార్టీగా చేర్చమని కొరుచూ పిటీషను దాఖలు చేయగా మీకు శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికిని మీరు తీసుకోనందున శ్రీ కోర్టువారు పేపర్లో ప్రకటనకు ఆర్డర్ వేసియున్నారు.

కావున పై నెంబరు దావాలో **ది. 03-03-2025 సం.రం. ఉదయం 10-30 ని॥లకు** మీరు గాని, మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(by court order)
వాయిదా తేది: 03-03-2025

R. Pullaji M.A.,B.L.
Narsapuram Advocate,
Dt. 25-02-2025 Narsapuram
Cell: 98493 00413

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్- అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 296/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
ఆరేపల్లి వెంకటరత్నం అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి వెంకటరత్నం, S/o. ఆదినారాయణ, డోర్ నెం. 2-30, 4th బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల బాలఫణి, S/o. యర్రయ్య, డోర్ నెం. 4-120, 4th బ్లాకు, గగ్గిపర్రు H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్- అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 12-03-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 25-02-2025 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్- జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 301/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
పజ్జూరి రమేష్ అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: పజ్జూరి రమేష్, S/o. మల్లేశ్వరరావు, డోర్ నెం. 5-23, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి మోహనరాణి, W/o. రమేష్, డోర్ నెం. 5-23, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్- జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 26-03-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 25-02-2025 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్- జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 331/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
మిద్దే సాయిలక్ష్మి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: మిద్దే సాయిలక్ష్మి, W/o. గోపాలరావు, డోర్ నెం. 7-15, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సూర్యవంశీధర్, W/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, గగ్గిపర్రు H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్- జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-03-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 25-02-2025 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్- జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 183/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
కట్టా పద్మావతి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: కట్టా పద్మావతి, D/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4th బ్లాకు, గగ్గిపర్రు H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్- జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 26-03-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 25-02-2025 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్- జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 311/2021

బిట్వీన్:
బ్యాంకు ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, నరసాపురం **-వాది**
అండ్
నిల్లా గిరిజ దుర్గ అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: నిల్లా గిరిజ దుర్గ, W/o. శ్రీను, డోర్ నెం. 3-25, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-03-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 25-02-2025 ఫోన్: 08814-274628